ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 271
పేజీలు : 5 వెల రూ. 2/-
ఆదివారం
25 డిసెంబర్ 2025
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

సెల్లార్లో చిక్కుకున్న ఐదుగురు!


పొగతీవ్రతతో సహాయక చర్యలకు ఆటంకం



2 లో

# టెండర్లపై విచారణకు సిద్ధం

- హరీశ్‌రావు లేఖ రాస్తే 2014 నుంచి ఇప్పటిదాకా సింగరేణి కాంట్రాక్టులపై సిట్ దర్యాప్తు చేయిస్తా
- సైట్ విజిట్ నిబంధన భారాస ప్రభుత్వ హయాంలోనే వచ్చింది
- సృజన్‌రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డికి అల్లుడు
- ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డితో ఏం సంబంధం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..



ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

తెలంగాణ ఏర్పడిన 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సింగరేణి సంస్థలో టెండర్ల కేటాయింపు లన్నింటిపై విచారణ చేయించడానికి సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. హరీశ్‌రావు తనకు లేఖ రాస్తే అవసరమైతే సిట్ వేసి విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. 'సింగరేణి టెండర్ల కేటాయింపుల్లో సైట్ విజిట్ సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన పెట్టి కాంగ్రెస్ వాళ్లు దోచుకుతిన్నారని హరీశ్‌రావు అంటున్నారు. ఈ నిబంధన 2018 నుంచి ఉంది. భారాస ప్రభుత్వ హయాంలోనే వచ్చింది' అని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో సింగరేణిలో 5 టెండర్లు కేటాయించగా వాటిలో 4 భారాస నాయకుల కంపెనీలకే వచ్చినట్లు ప్రకటించారు. మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలసి శనివారం ప్రజాభవన్?లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సింగరేణి టెండర్లపై విచారణ చేయాలని హరీశ్‌రావు కేంద్రానికి లేఖ రాయడం ఎందుకు 2014 నుంచి నేటి వరకు అన్నింటిపై విచారణ చేయాలని నాకు లేఖ రాస్తే సరిపోతుంది. అలా రాస్తే సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన నుంచి రాగానే నేను వెళ్లి చెప్పి విచారణ చేయించేందుకు ఒప్పిస్తా. తెలంగాణ వచ్చాక గనులలో మట్టి(ఓవర్ బర్డెన్- ఓబీ) తొలగింపు పనుల టెండర్లను సింగరేణి భారాస పాలనలో 20, కాంగ్రెస్ పాలనలో 5 కేటాయించింది.

ఇతర రాష్ట్రాల సంస్థల టెండర్లలోనూ సైట్ విజిట్ నిబంధన

నైనీ టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ నిబంధన ఎందుకు పెట్టారని హరీశ్ అంటున్నారు. 2018, 2021, 2023 సంవత్సరాల్లో సెంట్రల్ మైన్స్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ జారీ చేసిన మార్గదర్శకాల్లో టెండర్లలో ఈ నిబంధన పెట్టాలని సూచించినందునే నైనీకి కూడా సింగరేణి పెట్టింది. దానికి ముందు అనేక రాష్ట్రాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల టెండర్ల నోటిఫికేషన్లలో కూడా ఇది ఉంది. ఈ నిబంధన పెట్టడం తప్పు మిగతా 2లో..

## యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాని ధ్యేయం

రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




2 లో

## ధరణిని అడ్డుపెట్టుకుని భూముల్ని కాజేశారు

- ఫోరెన్సిక్ ఆడిట్‌లో సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో అక్రమాల గుర్తింపు
- చలానా సొమ్ము దారిమళ్లింపు వ్యవహారంలో 48 మందిపై క్రిమినల్ కేసులు
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి




2 లో

# యువత ఆలోచన కేంద్రాలుగా గ్రంథాలయాలు

- పుస్తకమంటే చర్చకు దారితీసే సాధనం
- 16వ హైదరాబాద్ సాహితీ పండగ ప్రారంభోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

2 లో



# టెండర్లపై విచారణకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కాకపోతే మరి నైనీ టెండర్ నోటిఫికేషన్?ను ఎందుకు రద్దుచేశారని అందరూ అనవచ్చు. ఆరోపణలు రాగానే... వాస్తవాలు ప్రజలకు పూర్తిగా తెలియకుండా ఆ నోటిఫికేషన్‌ను కొనసాగిస్తే అడ్డగోలుగా ఊహించుకుంటారని వెంటనే రద్దుచేయాలని చెప్పా.

సృజన్‌రెడ్డి మామ ఉపేందర్‌రెడ్డి ఇప్పటికీ భారాసలోనే ఉన్నారు.. పాత కాంట్రాక్టులన్నీ రద్దుచేసి సైట్ విజిట్ అనే నిబంధన పెట్టి సృజన్‌రెడ్డి అనే సీఎం బంధువుకి టెండర్లు కట్టబెడుతున్నారని హరీశ్‌రావు అంటున్నారు. శోధా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి ఎండీగా దీప్తిరెడ్డి ఉన్నారు. ఆమె భారాస మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కుమార్తె. ఆయన 2018లో కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో నాతో పాటు ఉండాలి. కానీ కాంట్రాక్టులు, టెండర్లు అని ప్రలోభాలు చూపి ఉపేందర్‌రెడ్డిని భారాసలో చేర్చుకున్నారు. ఆయన అల్లుడు.. దీప్తిరెడ్డి భర్తనే ఈ సృజన్‌రెడ్డి. ఇప్పటికీ ఉపేందర్‌రెడ్డి భారాసలోనే ఉన్నారు. సీఎం రేవంత్?రెడ్డికి దీంతో ఏం సంబంధం?

సైట్ విజిట్ సర్టిఫికెట్ తప్పనిసరి అనే నిబంధన పెట్టిన తరవాత ఇప్పటి వరకు 4 కంపెనీలకు మాత్రమే సింగరేణి టెండర్లను కేటాయించింది.

శోధా కంపెనీకి వీకే ఓసీ గని-1 కాంట్రాక్టును ఇచ్చింది. మందమర్రి కళ్యాణఖని ఓసీ కాంట్రాక్టును 2025 మేలో ఎక్స్‌ప్రెస్‌వే ఆర్‌వీఎస్‌ఆర్ కంపెనీకి ఇచ్చింది. ఆర్‌వీఎస్‌ఆర్ అంటే ఆర్.విద్యాసాగర్ రావు. ఎక్స్‌ప్రెస్‌వే కంపెనీ ఎండీ దీక్షిత్‌రావు. ఈ కంపెనీలు ఎవరివనేది అందరికీ తెలుసు. మొత్తం 12 మంది టెండర్లు వేయగా ఎవరికీ సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నిరాకరించలేదు. ఆర్‌జీ ఓసీ-2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు టెండర్‌ను సీ5 ఇంజినీరింగ్ ప్రైవేటు లిమిటెడ్‌కు 2025 జులై 4న ఇచ్చింది. ఈ కంపెనీ డైరక్టర్లు నిశాంత్‌రావు, మదన్‌మోహన్‌రావు. నిశాంత్‌రావు.. భారాస మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రావు కుమారుడు. ఎస్‌ఆర్‌పీ ఓసీ-2 ప్రాజెక్టు కోసం 12 మంది టెండర్లు వేయగా హర్ష కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్‌కి దక్కింది. ఈ కంపెనీలో ఎవరెవరు ఉన్నారో, ఇది భారాస పాలనలో ఎన్ని నీటిపారుదల ప్రాజెక్టులు పొందిందో, ఎవరితో చేతులు కలిపిందో అందరికీ తెలుసు. సైట్ విజిట్ నిబంధన పెట్టి మాకు కావాల్సిన వాళ్లకే టెండర్లు ఇచ్చి ఉంటే ఈ కంపెనీలకు వచ్చేవా ఇంత పారదర్శకంగా టెండర్లు కేటాయించినా విచారణ చేయాలని కేంద్రానికి లేఖ రాసి తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా హరీశ్‌రావు సింగరేణికి, తెలంగాణ ప్రజలకు నష్టం చేస్తున్నారు.

డీజిల్ కొనుగోలు నిబంధనలు భారాస హయాంలోనే మార్చారు...

సింగరేణి.. ఐవోసీ నుంచి డీజిల్ కొనుగోలు మానేసి ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇచ్చినట్లు హరీశ్?రావు ఆరోపించారు. కాంట్రాక్టర్లు నడిపే వాహనాలకు సంస్థ డీజిల్ సరఫరా చేసే విధానం సింగరేణిలో తప్ప దేశంలో ఎక్కడా లేదు. డీజిల్ సరఫరాలో ఒకప్పుడు పెద్ద స్కాం జరిగింది. అందులో నిందితులు ఇప్పుడు ఎక్కడున్నారనే వివరాలు తరవాత చెపుతా. పాత విధానం మారుస్తామంటే దేశవ్యాప్తంగా ఎలా జరుగుతుంటే అలా చేయాలని చెప్పా. నైనీ గనిలో మట్టి తొలగించే పనుల కాంట్రాక్టు నిబంధనలు మార్చి డీజిల్ సరఫరా వ్యయం కూడా కాంట్రాక్టరే భరించాలని భారాస హయాంలోనే 24-7-2022న ఉత్తర్వులిచ్చారు.

బొగ్గు ఉత్పత్తి పెంచుకోవాలి... బొగ్గుబావులపై ఏ రాబందులను, గద్దలను, ఏ పెద్దలను వాలనీయను. అదనంగా బొగ్గు ఉత్పత్తి పెంచుకోవాలి. గత పదేళ్లుగా కొత్త గనులు తెచ్చుకోలేదు. ఉత్పత్తి తగ్గిపోయి అంతిమంగా లాభాలు, ఆదాయం పడిపోయి సింగరేణిపై ఆధారపడిన కుటుంబాలు ఉపాధిని కోల్పోయే ప్రమాదముంది. బొగ్గు నాణ్యత లేకపోతే వాడకం కూడా తగ్గే ప్రమాదముంది. నాణ్యమైన బొగ్గు గనులను తెచ్చుకుని ఈ సింగరేణిని బతికించుకోవాలి. రాజకీయ లబ్ధి కోసమో, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో సింగరేణిపై విషం చిమ్మవద్దు. ఏమైనా అనుమానాలుంటే నా తలుపులు అన్నివేళలా తెరిచే ఉంటాయి. ఏం అడిగినా చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నా" అని భట్టి అన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాని ధ్యేయం

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

దేశంలోని యువతకు అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయమని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ హైదరాబాద్ మెన్స్‌క్లబ్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 213 మంది యువతీ, యువకులకు కిషన్‌రెడ్డి, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు నియామక పత్రాలు అందజేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా హకీంపేటలోని జాతీయ పారిశ్రామిక భద్రతా శిక్షణ అకాడమీలో జరిగిన మరో మేళాలో 238 మందికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నియామక పత్రాలు అందించారు. చాంద్రాయణగుట్టలో జరిగిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి ప్రసంగిస్తూ.. ఈరోజు దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో రోజ్‌గార్ మేళాలను నిర్వహించి 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం విశేషమన్నారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా 1.50 లక్షల స్టార్టప్ కంపెనీలతో కేంద్రం ఉద్యోగాలు కల్పిస్తోందన్నారు. 2030 నాటికి రక్షణ పరికరాల దిగుమతులు తగ్గించి దేశంలోనే తయారుచేసేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని భారీ తెరపై వీక్షించారు. సీఆర్‌పీఎఫ్ హైదరాబాద్ ఐజీ(మెడికల్) డాక్టర్ గణేశ్ చంద్ర పధీ, సీఆర్‌పీఎఫ్ హైదరాబాద్ డీఐజీపీ ఉదయభాస్కర్ బిల్లా తదితరులు పాల్గొన్నారు.

'ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అందరికీ తెలుసు. సిట్ విచారణకు నన్ను పిలిచి నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అధికారులు చెప్పారు.. ఇందుకు బాధ్యులెవరో తెలుసు.. ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్టు చేయలేదు.. ఎందుకంటే ఏఐసీసీకి ఫామ్‌హౌస్‌కు డీల్ కుదరలేదు' అని కేంద్ర సహాయ మంత్రి సంజయ్? ఆరోపించారు. హకీంపేటలో జరిగిన మేళాలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగాలు పొందినవారు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వికసిత్? భారత్? 2047 లక్ష్యంగా




చేయాలని పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇచ్చిందో తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను దోషిలా పిలిచారా లేక వాంగ్మూలం సేకరించారా అని ప్రశ్నించారు. సమావేశంలో నీసా డైరెక్టర్ డీపీ పరిహార్, డిప్యూటీ డైరెక్టర్ అనిల్ దాము, మేడ్చల్-మల్కాజిగిరిజిల్లాకలెక్టర్‌మనుచౌదరి పాల్గొన్నారు.

# యువత ఆలోచన కేంద్రాలుగా గ్రంథాలయాలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

గ్రంథాలయాలు యువతకు ఆలోచన కేంద్రాలుగా, చర్చా వేదికలుగా మారాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. మూడు రోజులపాటు జరగనున్న 16వ హైదరాబాద్ సాహిత్య పండగను నగరంలోని సత్వా నాలెడ్జి సెంటర్‌లో శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి రచించిన 'కరుణ: ది పవర్ ఆఫ్ కంపాషన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... "సాహితీ ఉత్సవానికి యువతీయువకులు అధికంగా హాజరవడం సంతోషంగా ఉంది. 350 మంది ప్రముఖవక్తలు తరలివస్తున్నారంటేనే... హైదరాబాద్ ప్రపంచస్థాయి సాంస్కృతిక, మేధో వికాస కేంద్రంగా ఎదుగుతోందని అర్థమవుతోంది. పుస్తకమంటే చర్చలకు దారితీసే సాధనం. కైలాష్? రచించిన పుస్తకాన్ని విడుదల చేయడం అదృష్టంగా భావిస్తున్నా. కరుణను నిర్వచించడం చాలా కష్టమైన పనైనా... ఆయన బాగా వివరించారు. మన నాగరికతలో కరుణను ధర్మం అనే పదంలో నిర్వహించాం. భారతీయ జీవన విధానం ధర్మం చుట్టూ తిరుగుతుంది. అయితే మనకు సరైన పదాలు దొరక్క ధర్మాన్ని మతంగా, సాధనను అభ్యాసంగా తప్పుగా అనువదిస్తున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తక రచయిత కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ... సాహిత్యం హద్దులను చెరిపేస్తుందని, పుస్తక పఠనంతో మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ... హైదరాబాద్‌ను మరింత నివాసయోగ్యమైన నగరంగా మార్చేందుకు పెద్ద ఎత్తున గ్రంథాలయాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎల్‌ఎఫ్ డైరెక్టర్లు ఉషా రామన్, తేజా బాలాంత్రపు తదితరులు పాల్గొన్నారు.

కరుణ కాంతిని వెలిగించడానికే నా పుస్తకం: కైలాష్ సత్యార్థి

సాహిత్య పండగ ప్రారంభోత్సవం అనంతరం 'కరుణ: ది పవర్ ఆఫ్ కంపాషన్' పుస్తకంపై దాని రచయిత కైలాష్ సత్యార్థితో రామన్ మెగసెసే అవార్డు గ్రహీత శాంతా సిన్హా చర్చించారు. ఈ సందర్భంగా కైలాష్? తన అనుభవాలను పంచుకున్నారు. "వందేళ్ల క్రితం ఇంటెలిజెన్స్ కోషెంట్(ఐక్యూ)ని కనిపెట్టారు. 15-20 ఏళ్ల క్రితం ఎమోషనల్ కోషెంట్(ఈక్యూ) అనే కొత్త భావనను తెచ్చారు. నేను కంపాషన్? కోషెంట్(సీక్యూ)ను ప్రతిపాదించా. ఇతరుల సమస్యలను తనవిగా భావించి పరిష్కారానికి దిగడమే సీక్యూ. అవగాహన, అనుసంధానం, అనుభూతి, చివరగా ఆచరణ అనే నాలుగు అంశాలు అందులో ఇమిడి ఉంటాయి. కరుణ అనేది శ్రీకృష్ణుడు చెప్పిన నిష్కామ కర్మ. ఏ గుర్తింపును ఆశించకుండా, అహంకారం లేకుండా ఇతరుల బాధలను తీర్చడమే మానవత్వం. నా పుస్తకాన్ని చదివి వదిలివేయకుండా... కరుణ కాంతిని ఎల్లెడెలా వెలిగించాలి. దాన్ని యువత పాటించాలి" అని కోరారు.

ప్రజల మధ్య ఐక్యత సాధించాలి!.. దేశంలో ముస్లింలతోపాటు అన్ని వర్గాలకు రక్షణ కల్పించాల్సిన అవసరముందని, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజల్లో ఐక్యత కోసం ప్రేమను పంచాలని తమిళ రచయిత్రి, సామాజిక కార్యకర్త, రాజ్యసభ సభ్యురాలు సల్మా పిలుపునిచ్చారు. సాహితీ పండగలో 'మనల్ని బంధించే బంధాలు' అంశంపై జరిగిన చర్చలో పద్మశ్రీ పురస్కారం, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మమాంగ్ దాయితో కలిసి పాల్గొన్నారు. "మహిళలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా రాసేందుకు ప్రయత్నించినపుడు ఎన్నో ప్రతిఘటనలు ఎదురయ్యాయి. నేను మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రమే ప్రస్తావించా. ప్రేమకు కులమతాలు ఉండవు. కానీ, ఇప్పుడు ప్రేమిస్తే లవ్‌జిహాద్ అంటున్నారు" అని సల్మా ఆందోళన వ్యక్తంచేశారు. "ది బ్లాక్ హిల్ పుస్తకంలో 19వ శతాబ్దంలో అరుణాచల్‌ప్రదేశ్ మీదుగా టిబెట్‌కు వెళ్లేందుకు వచ్చిన ఫ్రెంచి పూజారి కథను వాస్తవాల ఆధారంగా వివరించాం" అని మమాంగ్‌దాయి తెలిపారు.

# నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

హైదరాబాద్ నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఓ ఫర్నిచర్ దుకాణంలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. క్షణాల్లో భవనమంతా మంటలు వ్యాపించడంతో బయటకు రాలేక ఐదుగురు లోపలే చిక్కుకున్నారు. దట్టమైన పొగలు వ్యాపించటంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. ప్రమాదంపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. నాంపల్లి స్టేషన్‌రోడ్‌లోని హిందీ ప్రచార్ సభ భవనం పక్కన సాయి విశ్వాస్ ఛాంబర్స్ ఐదంతస్తుల భవనంలో బచ్చాస్ ఫర్నిచర్ దుకాణం ఉంది. శుక్రవారం రాత్రి కంటైనర్‌లో చైనా నుంచి భారీగా ఫర్నిచర్ వచ్చింది. దాన్ని రెండు సెల్లార్లలో భద్రపరిచారు. దుకాణంలో సుమారు 22 మంది పనిచేస్తున్నారు. అక్కడ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న యాదయ్య, లక్ష్మి దంపతులు.. తమ ఇద్దరు పిల్లలు ప్రణీత్(11), అఖిల్(7)లతో కలసి సెల్లార్‌లో నివాసం ఉంటున్నారు.

శనివారం పిల్లలిద్దరూ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయారు. పిల్లల్ని సెల్లార్?లోనే ఆడుకోవాలని చెప్పి తల్లిదండ్రులు పనిమీద బయటకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భవనంలోని రెండు సెల్లార్లలో అగ్నిప్రమాదం సంభవించింది. పొగలు రావడం గమనించి సిబ్బంది బయటకు పరుగులు తీశారు. దుకాణంలో పనిచేస్తున్న సుభాన్‌పుర నివాసి మహ్మద్ ఇంతియాజ్(27), శాస్త్రిపురం ప్రాంతానికి చెందిన సయ్యద్ హబీబ్(40)లు.. సెల్లార్లో చిక్కుకున్న ప్రణీత్, అఖిల్, బీబీ(55) అనే వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చేందుకు లోపలికి వెళ్లి.. తిరిగి రాలేదు. సెల్లార్‌లో మొత్తం ఆరుగురు ఉన్నారని అక్కడ పనిచేసే సిబ్బంది చెబుతున్నారు. మధ్యాహ్నం 1.15 గంటలకు యజమాని సతీష్ అగ్నిమాపకకేంద్రం, పోలీసు అధికారులకు సమాచారమిచ్చారు. 1.30 గంటలకు అగ్నిమాపకశాఖ సిబ్బంది రంగంలోకి దిగి.. దాదాపు గంటన్నర పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. భవనంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు రెండు రోబో ఫైటర్లను పంపారు. పొగ దట్టంగా వ్యాపించడంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. భవనం లోపల, పైభాగంలో ఎవరూ చిక్కుకోలేదని నిర్ధారించారు. సెల్లార్‌లోకి వెళ్లేందుకు అక్కడ నిల్వచేసిన ఫర్నిచర్ అడ్డంకిగా మారింది. నగర సీపీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సమాచారం అందగానే అగ్నిమాపక, ఎన్డీఆర్‌ఎఫ్, పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నట్లు సీపీ వివరించారు. మంటలు అదుపులోకి వచ్చినా పొగ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సహాయక బృందాలు లోపలకు వెళ్లలేకపోతున్నాయని చెప్పారు. భవనం లోపల నలుగురు చిక్కుకున్నట్లు భావిస్తున్నామన్నారు. ఇది పెద్ద ప్రమాదమని, అతికష్టం మీద మంటలను అదుపులోకి తెచ్చామని అగ్నిమాపకశాఖ డీజీ విక్రమ్‌సింగ్‌మాన్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో ఫర్నిచర్ నిల్వ చేశారన్నారు.

వేగంగా చర్యలు చేపట్టాలి: పొంగులేటి.. ఫర్నిచర్ దుకాణంలో సంభవించిన అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని విపత్తుల నిర్వహణశాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను రెవెన్యూ, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులను వెంటనే ఆదుకోవాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. పోలీస్, అగ్నిమాపక అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

# గ్రాండ్ నర్సరీ మేళాకు అనూహ్య స్పందన

- ఎన్టీఆర్ మార్గ్ ఐమాక్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన
- ఆకట్టుకుంటున్న రకరకాల పూలమొక్కలు
- అరుదైన పండ్ల మొక్కలు, మెడిసినల్ ప్లాంట్స్
- అరుదైన, ఎక్సాటిక్, ఇంపోర్టెడ్, దేశీయ, విదేశీ పూల మొక్కలు
- బోన్సాయ్, క్రీపర్స్, ఆడేనియం, బల్బ్ రకాలు, సీడ్స్, విత్తనాలు
- కిచెన్ గార్డెన్ మొక్కలు, ఇండోర్, అవుట్‌డోర్ ప్లాంట్స్
- టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్ కు అనువైన పరికరాలు
- గ్రీనరీ ప్రియులతో హార్టీకల్చర్‌షో సందడి



ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

కాంక్రీట్ జంగిలంగా మారుతున్న నగర జీవనంలో పచ్చదనం, ప్రకృతి సౌందర్యానికి ఆకాంక్షపడుతున్నవారికి గుడ్‌న్యూస్. హైదరాబాద్‌లోని ఐమాక్స్ సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 19వ గ్రాండ్ నర్సరీ మేళా ఆకట్టుకుంటోంది. గ్రీనరీ ప్రియులు, సందర్శకుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ మేళా ప్రత్యేక ఆకర్షణగా అగ్రి, హార్టీకల్చర్ షో నిర్వహిస్తున్నారు. నగరంలో టెర్రస్ గార్డెనింగ్, గ్రీనరీ అవసరం పెరిగిన నేపథ్యంలో జరుగుతున్న ఈ ప్రదర్శనకు అనూహ్య స్పందన లభిస్తోంది. సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ రకాల మొక్కలు, పూల మొక్కలు, గార్డెనింగ్ సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నర్సరీ ఉత్పత్తులతో ఈ మేళా కొలువుదీరింది. ఈ మేళాలో 120 స్టాల్స్ ఏర్పాటు చేశారు. కోల్?కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, ఆంధ్రప్రదేశ్, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన అరుదైన, ఎక్సాటిక్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మెడిసినల్ ప్లాంట్స్, కిచెన్ గార్డెన్ మొక్కలు, అవుట్‌డోర్ ప్లాంట్స్, బల్బ్ రకాలు, సీడ్స్, ఇండోర్ ప్లాంట్స్, ఆడేనియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవరింగ్ ప్లాంట్స్, ఫ్రూట్ ప్లాంట్స్, ఇంపోర్టెడ్ వెరైటీలు ప్రదర్శిస్తున్నారు. భారతదేశంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల అరుదైన పూల మొక్కలు ఇక్కడ చూడవచ్చు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్ వంటి ఆధునిక, సరికొత్త గార్డెనింగ్ పద్ధతులను ప్రదర్శిస్తున్నారు. బోన్సాయ్ గార్డెన్?కు సంబంధించిన అలంకరణ సామగ్రి, డెకరేషన్ మెటీరియల్ ఆకట్టుకుంటున్నాయి. రైతులకు, పట్టణ ప్రాంత గార్డెనర్లకు పాట్స్, పాటింగ్ మెటీరియల్, ఇతర అవసరాలకు వన్ స్టాప్ సొల్యూషన్‌గా ఈ మేళా ఉపయోగపడుతోంది. ఉత్తర భారత రాష్ట్రాలైన హర్యానా, వెస్ట్ బెంగాల్ నుంచి, దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి నర్సరీ యజమానులు, సప్లయర్లు పాల్గొంటున్నారు. మేళా ఇన్‌చార్జీ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజలతో పాటు తెలంగాణ వాసులు ఈ ప్రదర్శనను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేళా జనవరి 26 వరకు ఆదివారం, సోమవారాల్లో కొనసాగనుంది. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. ప్రకృతి ప్రేమికులు, గార్డెనింగ్ ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల ముగింపు పూజా కార్యక్రమంలో పాల్గొన్న మన్నె గోవర్ధన్ రెడ్డి

ఏఎం న్యూస్ / జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎర్రమంజిల్ డివిజన్ దుర్గా నగర్ కాలనీలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు పూజా కార్యక్రమంలో కమిటీ నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఖైరతాబాద్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఇన్చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి. ముఖ్యఅతిథిగా వచ్చిన మన్నే గోవర్ధన్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అర్చకులు. తరువాత అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు మన గోవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## సరస్వతి మాత ఆశీస్సులు తీసుకున్న బడుగు సతీష్, వారి టీం

ఏఎం న్యూస్ / జూబ్లిహిల్స్ :



శ్రీకృష్ణ నగర్ డివిజన్, వెంకటగిరిలో జగన్నాథ్ యూత్ అసోసియేషన్, సరస్వతీ మాత ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని సరస్వతీ మాత ఆశీస్సులు తీసుకున్నారు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ నాయకులు బడుగు సతీష్. ఈ పూజా కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు పులి రామ్మోహన్, బరిగెల జ్ఞానేశ్వర్, యువ నాయకులు కొండ నాగార్జున, సాయి, అసోసియేషన్ కమిటీ సభ్యులు దిగంబర పాండే, ప్రాఫుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శాలువాతో ఘనంగా సన్మానించారు కమిటీ సభ్యులు.

## వివరాలను తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్

ఏఎం న్యూస్ / జూబ్లిహిల్స్ :




నాంపల్లిలో జరిగిన ఫర్నిచర్ షాపు అగ్ని ప్రమాద ఘటన స్థలానికి చేరుకున్నారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో ఇంత ఘోరమైన అగ్ని ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు.. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.

## మేడారంలో రహమత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి

ఏఎం న్యూస్ / జూబ్లిహిల్స్ :



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం జాతర, అడవి తల్లి ఒడిలో, జంపన్న వాగు ఒడ్డున వెలసిన శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి. ఈ సందర్భంగా సి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ అడవిబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపాలైన సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఈ రోజుని నేను మర్చిపోలేని రోజు అని అన్నారు.

## ధరణిని అడ్డుపెట్టుకుని భూముల్ని కాజేశారు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :

ధరణి పోర్టల్‌ని అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, పోర్టల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని రిజిస్ట్రేషన్ల చలానా సొమ్మును కాజేశారని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అందరి బాగోతాలనూ బయటపెడతామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ ప్రాజెక్టు కింద ఫోరెన్సిక్ ఆడిట్ చేయించగా... ఈ జిల్లాల్లో అనేక అవినీతి, అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదిక ద్వారా గుర్తించామని తెలిపారు. ఈ నివేదిక పరిశీలన పూర్తయిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సాగు భూముల రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ఛార్జీల దారిమళ్లింపుపై ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ సభ్యులతో శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. ఇంటెలిజెన్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు అనిశా ఎస్పీ సింధు శర్మ, సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు, రిజిస్ట్రేషన్ల డీఐజీ ఎం.సుభాషిణి, సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎ.సంపత్, ఎన్‌ఐసీ ప్రతినిధి శ్రీనివాస్, హోంశాఖ సలహాదారు పి.శరత్‌కుమార్‌తో ఆయన చర్చించారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్‌గాంధీ హనుమంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ ప్రారంభం నాటి నుంచి 35 లక్షల లావాదేవీలు జరిగినట్లు మంత్రికి హైలెవల్ కమిటీ నివేదించింది. ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లను గుర్తించామని... 1,109 దస్తావేజులకు సంబంధించి రూ.4 కోట్లు దారిమళ్లాయని వెల్లడించింది. ధరణి పోర్టల్లోని లొసుగులతో చలానా సొమ్మును కాజేసిన అంశంలో ఎవరి పాత్ర ఎంత ఉంది తెరవెనుక ఎవరైనా ఉన్నారా రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా అని కమిటీ సభ్యులను మంత్రి ఆరా తీశారు. కమిటీ సమర్పించిన ప్రాథమిక నివేదికను పరిశీలించిన మంత్రి... మరింత లోతైన విచారణ చేసి తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు.

ధరణిలో లొసుగులతోనే...

"నాటి ప్రభుత్వం ఎలాంటి ముందుచూపు లేకుండా, కుట్రపూరితంగా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. ఈ పోర్టల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ సాంకేతికత ద్వారా ఆడిట్ నిర్వహించాం. అక్రమాలను గుర్తించి... తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాం. దీనికి సంబంధించి 9 జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు రూ.వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు రూ.10 వేల కోట్లు అని, మరొకరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు" అని పొంగులేటి పేర్కొన్నారు. రెండో విడతలో శిక్షణ పూర్తిచేసుకున్న రెండు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఖమ్మంలో ఆదివారం నిర్వహించనున్న కార్యక్రమంలో లైసెన్స్‌లను అందజేయనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మౌలిక వసతుల సమస్యలపై డిప్యూటీ మేయర్ తనిఖీ





ఏ ఎం న్యూస్ ఓయూ:
ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలు, వీధి దీపాల అప్రయోజనకర స్థితి, రోడ్ల దయనీయ పరిస్థితి తదితర మౌలిక వసతుల సమస్యలపై శనివారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలన నిర్వహించారు. ఈ తనిఖీలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓయూ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) శ్రీ జగన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ అప్పలనాయుడు డిప్యూటీ మేయర్‌కు వివరణ ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు సరైన పారిశుద్ధ్య వసతులు లేకపోవడం, పనిచేయని వీధి దీపాల కారణంగా రాత్రి వేళ భద్రతా సమస్యలు తలెత్తడం, అలాగే చుట్టుపక్కల రోడ్ల దుస్థితి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై స్పందించిన డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి అధికారులు మరియు ఉస్మానియా యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి, ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అవసరమైన పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల అభివృద్ధి వంటి పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

## జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్
## కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు..

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :





"జాగో భాగ్యనగర్, చలో బాలాపూర్" అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నిజాంబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భూమండల జీవన్ మోహిత్ తో కలిసి జెండా ఊపి బాలా పూర్‌కు బయలుదేరిన బస్సులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, దేశ భద్రత, రాష్ట్ర శాంతి, హిందూ ధర్మ రక్షణకు ముప్పుగా మారుతున్న అక్రమ చొరబాట్లపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భాగ్యనగరాన్ని అసాంఘిక శక్తుల నుండి రక్షించుకోవాలంటే ఇలాంటి ఉద్యమాలు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన రోహింగ్యా చొరబాటుదారులను దేశం నుంచి పూర్తిగా తిరిగి పంపే వరకు నిరంతరంగా పోరాడి భాగ్యనగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా బస్సులో ప్రయాణిస్తూ బాలా పూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తూము శైలేష్ కుమార్, చంద్రశేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి
### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షతన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ముసాపేటలోని పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో శనివారం జరిగింది. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను, దృష్టిలో పెట్టుకొని కార్య కర్తలను నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పూర్తిస్థానాలు గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారి నుండి సలహాలు సూచన లు సేకరించారు. బూత్ లెవెల్ కమిటీలను నియమించేందుకు త్వరలో డివిజన్ స్థాయి నాయ కులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా బండి రమేష్ స్పష్టం చేశారు. ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేలా చర్యలు తీసుకోవడం, అర్హులైన లబ్ధిదారులందరికీ వాటి ఫలాలు అందేలా చూడటం కార్యకర్తల బాధ్యత అని రమేష్ ప్రకటించారు. ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని ప్రత్యర్థి పార్టీల వ్యూహాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్ ,సేవ్ దళ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్. ఎన్.నగర్‌లో మయూరి సింగ్, సునీత రావు, పుస్తకాల కవిత

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం(ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎ) అనేది గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో కనీసం వందరోజులపాటు ఉపాధి(పని) కల్పించే చట్టపరమైన హామీ. అటువంటి పథకంలో మహాత్మా గాంధీ పేరును తీసివేసి వి బి -జి ఆర్ ఏ ఎం జి గా పెట్టడం ఎంతవరకు సమంజసం అని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సుతారావు ముదిరాజ్ సమక్షంలో, ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ సెక్రటరీ మయూర్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న, ఈ కార్యక్రమాన్ని సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుస్తకాల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లక్ష్మీ నరసింహ నగర్ (ఎల్ ఎన్ నగర్ ) లో శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన మయూరి సింగ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ వివిధ హోదాల నాయకురాళ్లు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగిలి సునీత రావు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలకు హక్కును తిరిగి కల్పించాలని అన్నారు. పుస్తకాల కవిత మాట్లాడుతూ పంచాయతీల పాలనాధికారాన్ని తిరిగి పునరుద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ మహాత్మగాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ పథకాన్ని మళ్లీ పునరుద్దించాలని కోరుతున్న ప్లకార్డులు పట్టుకొని గట్టిగా నినాదాలు ఇచ్చారు.



# 30 మందికి సర్టిఫికెట్లు జారీచేసిన డైరెక్టర్ స్వామి దాస్, వారి టీం



ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
ఎల్ - షద్దయ్ అంటే సర్వశక్తివంతమైన దేవుడు అని అర్థం. ఇది బైబిల్ దేవుని నామాలలో ఒకటి. అబ్రహం కు దేవుడు తనకు తానుగా ఎల్ - షాద్దయి గా పరిచయం చేసుకున్నాడు. బైబిల్ కాలేజీలు దేవుని శక్తిని వ్యాఖ్యాన్ని బోధించడానికి స్థాపించ బడ్డాయి. అటువంటి కాలేజీగా ఉన్న తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ లో ఉన్న ఎల్-షద్దాయి బైబిల్ కాలేజ్ ఇండియా కు ఫౌండర్, డైరెక్టర్ గా బి. స్వామి దాస్ కొనసాగుతున్నారు. కాలేజీకి ప్రిన్సిపల్‌గా కిరణ్ కొనసాగు తున్నారు. కొడపాక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో 30 మంది యువతి యువకులకు గత సంవత్సరము 11 / 04 / 2025 నుండి 08 /01 / 2026 వరకు జరిగి సెకండ్ బ్యాచ్ శిక్షణ తరగతులు ముగిశాయి ఇందులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గురువారం(22/1/2026) అభి శక్తులైన దైవజనులచే, సంఘ పెద్దల సమక్షంలో 30 మంది యువతీ యువకులకు అభిషేకించి ఎల్షదాయ్ బైబిల్ కాలేజ్ ఇండియా. వారు సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ ఆర్డినేషన్ కార్యక్రమంలో వాక్య సందేశం అందించారు. రెవరెండ్. డాక్టర్. సిన్ హా. ఈ కార్యక్రమంలో అభిషేకింపబడిన దైవజనులు. రెవ. రవికుమార్. బైబిల్ టీచర్.కె. సాంసన్. ఆర్చ్ బిషప్, మోజస్. విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ స్వామి దాసు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత నైపుణ్యంతో యువతీ యువకులకు నైపుణ్యమైన బోధకులచే విద్యను అందిస్తామని అన్నారు.



# చిన్మయ మిషన్ ప్రాధన్యతను వివరించిన స్వామి స్వరూపానంద

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
చిన్మయ మిషన్ స్థాపనకు 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న అమృత మహోత్సవ్ వేడుకలలో భాగంగా, చిన్మయ మిషన్ గ్రేటర్ హైదరాబాద్ శనివారం ఎన్‌టీఆర్ స్టేడియం, (హైదరాబాద్ లో)లో అత్యాధునిక ఏఐ, వీఆర్, సాంకేతికతలతో రూపొందించిన ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతి కేంద్రం 'చిన్మయ ఎక్స్‌పీరియన్స్' ను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి చిన్మయ మిషన్ గ్లోబల్ హెడ్ పూజ్య స్వామి స్వరూపానంద జీ తో పాటు, స్వామి బోధమయానంద జీ, డైరెక్టర్, వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్, రామకృష్ణ మఠం, హైదరాబాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాంప్రదాయ మంత్రోచ్చారణలతో పాటు పూర్ణకుంభంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం చిన్మయ వాణి బుక్ స్టోర్, చిన్మయ ఉపహార్ మెర్చండైజ్ స్టాల్, చిన్మయ మిషన్ గ్రాస్‌రూట్ కార్యకలాపాల స్టాల్ లను ప్రారంభిం చారు. అనంతరం అతిథులు స్టాళ్లను సందర్శించి, ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఆకర్షణీయమైన, ఇంటరాక్టివ్ ప్రదర్శనలను ఆస్వాదించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఏఆర్, వీఆర్ ఆధారిత అనుభూతి స్టాల్. ఇది సందర్శకులకు ఒక అపూర్వమైన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని అందించే అత్యాధునిక సాంకేతిక కేంద్రం. ఈ స్టాల్‌లో పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానంద వారి జీవితం, బోధనలు, అలాగే ప్రత్యేకంగా రూపొందించిన చిన్మయ మిషన్ 75 సంవత్సరాల ప్రయాణ కాలరేఖ ను ప్రదర్శించడంతో పాటు, ఆధునిక సాంకేతికతను శాశ్వతమైన వేదాంత జ్ఞానంతో మేళవిం చారు. ఈ వేడుకల ను రెండు రోజుల పాటు జరుగుతాయని, ఎన్‌టీఆర్ స్టేడియంలో సందర్శకులు మొత్తం నాలుగు ముఖ్య స్టాళ్లను సందర్శించవచ్చు. సమావేశంలో మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడిన పూజ్య స్వామి స్వరూపానంద జీ, చిన్మయ మిషన్ 75 సంవత్సరాల స్ఫూర్తిదాయకమైన ప్రయాణం, వేదాంత ఆధారిత ఆధ్యాత్మిక విద్యపై సంస్థ అంకితభావం, అలాగే 'చిన్మయ ఎక్స్‌పీరియన్స్' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా ఆధునిక సమాజంలో చిన్మయ మిషన్ ప్రాధాన్యతను వివరించారు. ప్రారం భోత్సవం అనంతరం చిన్మయ ఎక్స్‌పీరియన్స్ స్టాళ్లు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చారు. సందర్శకుల నుంచి ఈ స్టాళ్లుకు విశేష స్పందన లభించింది. అమృత మహోత్సవ్ వేడుకల లో భాగంగా ఆదివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, మెగా భగవద్గీతా పారాయణ కార్యక్రమం ను చిన్మయ మిషన్ గ్రేటర్ హైదరాబాద్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో 50,000 మందికి పైగా పాల్గొని పవిత్ర శ్లోకాలను సామూహికంగా జపించనున్నారని, ఇది ఈ ప్రాంతంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమూహ కార్యక్రమాలలో ఒకటిగా నిలవనుంది. ఈ కార్యక్రమనికి భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరయ్యారు.



## గౌరవ డాక్టరేట్ అందుకున్న వాగ్దేవి

ఏ ఎం న్యూస్ ఓయూ:



యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ ఓపెన్ యూనివర్సిటీ–హైదరాబాద్ నుంచి లీడర్ షిప్ ఎక్స్ లెన్స్ ఎంటర్ప్రెన్యూర్ విజన్ విభాగంలో వాగ్దేవి డొల్లు గౌరవ డాక్టరేట్ను అందుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన పలువురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రిటైర్డు జడ్జి డా. మధు సూధన్రావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. దీపక్ ఫ్రాన్సిస్, యూనివర్సిటీ కరస్పాండెంట్ మేరీ తదితరులు వాగ్దేవికి డాక్టరేట్ను ప్రధానం చేశారు. ఎ కార్పొరేట్ నాయకత్వం, వ్యవస్థాపకత ఐటీ శిక్షణలో వాగ్దేవి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. డిజిటల్ వ్యూహం, ఎన్ఎల్పి ఆధారిత నాయకత్వ అభివృద్ధి, వ్యాపార స్కేలింగ్లో నిపుణులుగా నాయకత్వ నైపుణ్యం వ్యవస్థాపక దృష్టి, కోవిడ్ యుగ పరివర్తనలు, డిజిటల్ పరివర్తన వ్యాపార వృద్ధి ద్వారా సంస్థలకు మార్గనిర్దేశం చేయడం ద్వారా వాగ్దేవి గౌరవ డాక్టరేట్కు ఎంపికైనారు.

## నూతి శ్రీకాంత్ గౌడ్‌కి వినతి పత్రం సమర్పించిన కాటూరి రమేష్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి రమేష్, ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమ ర్పించారు. ఈ వినతి పత్రంలో జూబ్లీహిల్స్ డివిజన్(ఖైరతాబాద్ నియోజకవర్గం) లో నివసిస్తున్న టువంటి బీసీ వర్గానికి చెందినటువంటి నిరుపేద కుటుంబాలకి కాంగ్రెస్ పార్టీ తరపున బీసీ కార్పొ రేషన్ ద్వారా తగిన ఆర్థిక సహాయం చేసి వారి జీవితాలలో వెలుగు నింపాలని కోరారు. వినతి పత్రానికి స్పందించిన కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా అప్లికేషన్ చేసుకున్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారం అందిస్తానని కాటూరి రమేష్‌కి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోదాస్ నాగార్జున, భవాని రమేష్, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవి షష్ఠి వింశతి తమ 26వ వార్షిక మహోత్సవము

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



గాజులరామావరం, మహాదేవపురంలోని శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి దేవి 26వ వార్షిక మహోత్సవము ఘనంగా నిర్వహించారు. సందర్భంగా యోగాచార్య జగన్ గురూజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి దేవి ఆశిస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, గొట్టిముక్కల జశ్వంత రావు, మోలుగు బీంరావ్, మేకల సుదర్శన్, నళిని కాంత్, శివ చౌదరి, పిడికిటి గోపాల్ చౌదరి, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరబాద్ సిపి రమేష్ రెడ్డికి అభినందనలు తెలిపిన అంబాల మహేష్ గౌడ్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లిలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హాజరైన సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డిని బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సిపిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## సుడాన్ దేశస్తునికి చికిత్స చేసిన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి దంపతులు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య భాగంలో ఉన్న ఒక పెద్ద దేశం సూడాన్. దీని రాజధాని ఖార్జుమ్. ప్రపంచంలోని అతి పొడవైన నైలునది ఈ దేశం గుండా ప్రవహిస్తూ ఉంటుంది. అటువంటి సూడాన్ దేశానికి చెందిన వాడి హసన్ ఆదమ్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని కమ్మెల శ్రీధర్ గారి కిడ్నీ సెంటర్ నందు చికిత్స తీసుకున్నారు. వీరికి ప్రధాన డాక్టర్లు అయిన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, వారి శ్రీవారు డాక్టర్ కమ్మల శ్రీధర్ చికిత్స అందించారు.